బొజ్జన్నపేటలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కార్యకర్తలకు అండగా ఉంటా..

మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నర్సింహులపేట, డిసెంబర్ 21 : అధికారం ఉంది కదా.. అని అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని, కార్యకర్తల కోసం ఉద్యమిస్తామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఇస్సంపల్లి అనిల్‌పై అక్రమ కేసుపెట్టగా, ఆయనను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ.. గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా ఇవ్వక, పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయక రైతులు తీవ్రఇబ్బంది పడుతున్నారన్నారు. భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక, ప్రశ్నించే కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మైదం దేవేందర్, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరావు, వీరన్న, రమేశ్, శ్రీహరి, గౌస్, వసుందర్, సారయ్య, సైదులు, నాయకులు పాల్గొన్నారు.

దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎంపీ మాలోత్ కవిత

హామీలను వెంటనే అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 21 : సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు ఆమె శనివారం సంఘీభావాన్ని ప్రకటించి మాట్లాడారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేసినప్పుడు రేవంత్‌రెడ్డి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న, మహబూబ్ పాషా, ఆంగోత్ కిషన్‌నాయక్, సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు మహాంకాళి వీరన్న, కేజీబీవీ ఎస్‌వోలు, అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రకాశ్‌కు పరామర్శ

కేసముద్రం : అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కదిర ప్రకాశ్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత శనివారం పరామర్శించారు. ప్రకాశ్ తల్లి యశోద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట మాజీ ఎంపీపీ కదిర రాధిక, మాజీ సర్పంచ్ స్రవంతి, ముత్యం వెంకన్నగౌడ్, మహిబూబ్ పాష పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ కౌన్సిలర్ చల్లాల ఉమ భర్త యాకయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గాంధీపురం గ్రామంలో యాకయ్య దశదిన కర్మకు హాజరయ్యారు. యాకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాళ్ల మురళీధర్‌రెడ్డి, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, చిల్యాల జనార్దన్, కత్తుల ఎలెందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్జక్షిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

RENT

★3 Floors building for Rent, Each Floor has 3600sft. Ground Floor for Parking Place available, Opp: ASM Degree & PG Womens College, Fort Road, Warangal. M: 9849987808/8309884828
NTW-17386

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడాలి

- అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

మహబూబాబాద్ రూరల్: అంబేద్కర్ సెంటర్‌వద్ద నిరసన తెలుపుతున్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

ఇనుగుర్తి: అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 21 : మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడాలని గిరిజన, ప్రజా సంఘాలు, కిసాన్ పరివార్ నాయకులు డాక్టర్ వివేక్, గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. అమిత్ షా పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు గిరిజన, సామాజిక దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్‌కు ప్రపంచదేశాల్లో మంచి గుర్తింపు ఉందని, అలాంటి గొప్ప వ్యక్తిపై కేంద్ర హోంమంత్రి హోదాలో ఉన్న అమిత్ షా ఇష్టానుసారంగా మాట్లాడడం సరికాదన్నారు. తక్షణమే అతడిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. అనంతరం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్, ఎంఢీ ఫరీద్, సీనియర్ జర్నలిస్టు డీవై గిరి, మంగళంపల్లి కన్న, సామేల్, శివవర్మ, మనోజ్, విష్ణునాయక్, వెంకటేశ్, హరి, వెంకన్న, గణేశ్, రవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మనువాద ధోరణి మరోసారి పార్లమెంటు సాక్షిగా బయటపడిందన్నారు. కార్యక్రమంలో సాదుల శ్రీనివాస్, సూర్ణపు సోమయ్య, ఆకుల రాజు, రాజన్న, ఉపేందర్, వెంకన్న పాల్గొన్నారు.

ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి : పార్లమెంటులో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్‌షా దిష్టిబొమ్మను శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో దహనం చేశారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బేతమల్ల చంద్రయ్య, రామ్మూర్తి, వెంకన్న, దీకొండ వెంకన్న, బాబురావు, కట్టయ్య, రజినీకాంత్, పింగిలి శ్రీనివాస్, మలిశెట్టి శోభన్ పాల్గొన్నారు.



పోచంపల్లితండాలో గిరిజన రైతులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర, డిసెంబర్ 21 : రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పోచంపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో దేవాదుల కాల్వ నిర్మాణానికి భూములను కోల్పోయిన నిర్వాసితుల కోసం ప్రభుత్వం రూ.11.40 కోట్లు మంజూరు చేయగా, శనివారం ఆమె పోచంపల్లితండాలో 250 మంది రైతులకు చెక్కులు అందజేసి మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, వారి అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. నియోజకవర్గంలో దేవాదులతో ప్రతి చెరువు, కుంటను నింపి రైతులకు సాగునీటి కష్టాలు లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఆర్డీవో గణేశ్, ఎంపీడీవో వేణుమాధవ్, బ్లాక్ అధ్యక్షుడు హమ్యానాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేశ్, ధరావత్ సురేశ్‌నాయిక్, సంచు సంతోష్, సీనియర్ నాయకులు విజయపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రంగు మురళి, డైరెక్టర్లు మన్మోహన్‌రెడ్డి, పూర్ణచందర్, గోపాల్ పాల్గొన్నారు.

డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డోర్నకల్ : విద్యార్థులు దాతల సహకారానికి సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని డీఈవో రవీందర్‌రెడ్డి అన్నారు. శనివారం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు తయారు చేసిన మ్యాథ్స్ కృత్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం డోర్నకల్ జడ్పీహెచ్ఎస్‌లో 1982విద్యార్థులు (ఆరు సైకిళ్లు), ఉపాధ్యాయురాలు మంజూలత మూడు సైకిళ్లు, గ్రేసమ్మ ఒక సైకిల్ ఇవ్వగా డీఈవో విద్యార్థులకు అందజేశారు. అదే విధంగా డోర్నకల్ లయన్స్ క్లబ్ సహకారం 10వ తరగతి విద్యార్థులు 87మందికి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటి లింగం, ఎంఈవో లక్ష్మి, లయన్స్ క్లబ్ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, హెచ్ఎం నరసింహరావు, సైకిళ్ల దాతలు రామకృష్ణ, ఇమామ్ పాల్గొన్నారు.

గణిత నమూనాలను చూపుతున్న పాఠశాల విద్యార్థులు

గణితంపై భయాన్ని పోగొట్టుకోవాలి

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: విద్యార్థులు గణితంపై భయాన్ని వీడి నిరంతరం సాధన చేయాలని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సంకా భద్రీనారాయణ అన్నారు. శనివారం పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలని, ఇందులో పరిజ్ఞానం ఉన్న వారు దేనినైనా సాధిస్తారని అన్నారు. అనంతరం విద్యార్థులు గణిత నమూనాలతో తయారు చేసిన మ్యాథ్స్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం స్నేహలత, నాగయ్య, రమాదేవి, బాబురెడ్డి, సుజాత, మమత, హైమావతి, సౌభాగ్య పాల్గొన్నారు. అలాగే కురవి ఉన్నత పాఠశాలలో, నెల్లికుదురు మండలంలోని నైనాల ప్రాథమికోన్నత పాఠశాలలో, తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, డోర్నకల్ చిల్కోడు జడ్పీహెచ్ఎస్‌లో దంతాలపల్లి మండలంలోని దాట్ల, పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల ప్రభుత్వ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బీరులో చెత్తాచెదారం

గూడూరు, డిసెంబర్ 21 : చల్లని బీరు తాగుదామని వెళ్లిన మందుబాబుకి బీరు సీసాలో చెత్తాచెదారం కనిపించడంతో అవాక్కైయ్యాడు. మండల కేంద్రంలోని ఓ వైన్‌షాపులో ఈ ఘటన జరిగింది. దీంతో బీరు తాగకముందే కిక్కిచ్చిన మద్యం ప్రియుడు ఇదేంటని కౌంటర్‌లో ఉన్న వ్యక్తిని ప్రశ్నించగా.. ఇదంతా కామన్ అని నిర్లక్ష్యం సమాధానం ఇచ్చాడు. దీంతో మద్యంబాబు గట్టిగా అడగడంతో అతడికి మరో బీరు ఇచ్చి పంపించారు.

బీరులో చెత్తాచెదారం

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కేసముద్రం, డిసెంబర్ 21 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. కల్వల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలను నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 31న మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కల్వల మోడల్ స్కూల్‌లో గణిత దినోత్సవం, తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అలాగే కేసముద్రం స్టేషన్ హైస్కూల్‌లో గణిత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్లు అల్లం నాగేశ్వరరావు, మహేందర్‌రెడ్డి, డీఈ విజయ్‌కుమార్, తహసీల్దార్ దామోదర్, ఎస్సై మురళీధర్‌రాజ్, ఎంపీడీవో క్రాంతి, ఏఈ రాజు, గ్రామస్తులు పిచ్చయ్య, ఎల్లగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహం ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్ : జమాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వాసవీ కపుల్స్ ఆధ్వర్యంలో సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరించారు. జంగాల సదాశివుడు ప్రత్యేక చొరవతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాలకు సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యార్థులకు మెటీరియల్ అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండి ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విద్యా ప్రవేశ్' మూల్యాంకనం పరిశీలన

డోర్నకల్ : ఎంపీఎస్ఎస్ ముల్కలపల్లి, ఎంపీపీఎస్ కన్నెగుండ్ల పాఠశాలలో విద్యా ప్రవేశ్ ఫేజ్-2 మూల్యాంకనాన్ని ఎన్‌సీఈఆర్‌టీ ఢిల్లీ ప్రొఫెసర్ టీ కొండల్‌రావు శనివారం నిర్వహించారు. విద్యా ప్రవేశ్ మూల్యాంకనం ఫేజ్-2కు ముల్కలపల్లి, కన్నెగుండ్ల ఎంపీపీ పాఠశాలలు ఎంపిక కాగా, 8 మంది చొప్పున ఒకటో తరగతి విద్యార్థులకు కిట్స్ ఉపయోగించిన మూల్యాంకనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లుగా అంగోత్ రమేశ్, డీఎస్ వినోద్‌కుమార్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి చంద్రశేఖర్‌ఆజాద్, ఎంఈవో లక్ష్మి, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాంధరావు పాల్గొన్నారు.

26 నుంచి వార్షికోత్సవాలు

డోర్నకల్ : ఈ నెల 26న నిర్వహించే సీపీఐ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం డోర్నకల్ పట్టణంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 26న గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగరేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి రమేశ్, ప్రబేశ్, స్వామి, రవి, దుర్గారావు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నర్సింహులపేట, డిసెంబర్ 21 : మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్యాతండాకు చెందిన భూక్యా బిచ్చ (65) శనివారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బిచ్చ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రవీందర్‌రెడ్డి, రవి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం

తొర్రూరు, డిసెంబర్ 21 : ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో కీలకమని, వాటిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేశ్‌గౌడ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని వికాస్ హై స్కూల్లో ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఓటు వేసే విధానంపై మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కేవీ రెడ్డి, విజయభాస్కర్, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, ఏవో నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

తొర్రూరు, డిసెంబర్ 21 : తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన కమిషనర్ శాంతికుమార్‌తో కలిసి మున్సిపాలిటీ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్స్ నిరీక్షణరావుతో కలసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్‌లు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గజానంద్, గుగులోత్ శంకర్, నాయకులు జై సింగ్, కర్నే నాగరాజు, పీర్ల జంపా, కో ఆప్షన్ సభ్యులు ఏకాంత, మేనేజర్ కట్ట స్వామి పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

డోర్నకల్ : క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. శనివారం డోర్నకల్ బిషప్ గ్రౌండ్‌లో సీఎం కప్ జిల్లాస్థాయి పుట్‌బాల్ పోటీలను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, తహసీల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, మున్సిపల్ మేనేజర్ నాగరాజు, మున్సిపల్ హెల్త్‌అసిస్టెంట్ అహ్మద్, వ్యాయామ ఉపాధ్యాయులు రవి, గోవర్ధన్, శ్రీను పాల్గొన్నారు.

కల్పనాదేవికి డాక్టరేట్

కల్పనాదేవి

బయ్యారం : బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన గంగావత్ కల్పనాదేవి కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ విభాగంలో డాక్టరేట్ పొందారు. 'డెవలప్‌మెంట్ ఆఫ్ న్యూ ఆక్సిజన్ అండ్ నైట్రోజన్ కంటైనింగ్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ యాంటి ఇన్ ఫ్లమోటరీ యాక్టివిటీ' అనే అంశంపై విశ్రాంత ఆచార్యులు సారంగపాణి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేయగా, కేయూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

దంతాలపల్లి, డిసెంబర్ 21 : మధ్యాహ్న భోజన నిర్వాహకులు నాణ్యత పాటించాలని తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్ సూచించారు. శనివారం మండలంలోని గున్నెపల్లి గ్రామంలో ప్రాథమికకొన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పిల్లలకు నిర్వాహకులు నాణ్యత పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు అశోక్, యాకన్న పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

గార్ల, డిసెంబర్ 21 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో వీరభద్రరావు అన్నారు. శనివారం మం డల కేంద్రంలోని కేజీబీవీలో వారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించా రు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు.

గార్ల కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 21 : సెకండ్ ఏఎన్ఎంల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగన్న అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా సంవత్సరాల నుంచి ఏఎన్ఎంలు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, ఈ నెల 29న జరిగే రాత పరీక్షను రద్దు చేసి, ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న వారిని యథావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, నజీమా, విజయ, సుమలత, భవిత, హరిత పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

కేసముద్రం, డిసెంబర్ 21 : విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని డీఎంహెచ్‌వో మురళీధర్ వైద్యులు, సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీని శనివారం తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్లు, మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యం కోసం వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని,సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ సురేశ్, డాక్టర్ నంబికిశోర్, సిబ్బంది ఉన్నారు.

వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

డోర్నకల్, డిసెంబర్ 21 : ఈ నెల 26న నిర్వహించే సీపీఐ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం డోర్నకల్ పట్టణంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 26న గ్రామాల్లో ఎర్ర జెండాలు ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి తురక రమేశ్, ప్రబేశ్, స్వామి, రవి, దుర్గారావు పాల్గొన్నారు.

ఘనంగా యోగా డే

డోర్నకల్, డిసెంబర్ 21: నేషనల్ యోగా డేను శనివారం డోర్నకల్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బాపూజీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎంవో ఎల్లయ్య మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రోజూ గంట పాటు యోగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివ, సూపర్‌వైజర్ ప్రమీల, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలి

గూడూరు, డిసెంబర్ 21 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రవిచంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, అయోధ్యపురం ఉన్నత పాఠశాలలో కొత్త సీపీఎస్ విధానం రద్దు చేయాలని రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కొత్త సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా ఆదివారం వరంగల్ నిర్వహించనున్న సభకు ఉపాధ్యాయ, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ